RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 39 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 12 నవంబర్ 2024

# 2,94 లక్షల కోట్లతో ఎపి వార్షిక బడ్జెట్








- రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్లు
- రెవెన్యూ లోటు 34,743.38 కోట్లుగా అంచనా
- ద్రవ్యలోటు 68,742.65 కోట్ల రూపాయలు
- వ్యవసాయం, విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట
- పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేటాయింపు

2లో





తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల

## గురువారానికి అసెంబ్లీ వాయిదా

### ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం: అయ్యన్న

### నేడు మధ్యాహ్నం టీడీపీ-జనసేన-బీజేపీ శాసనసభాపక్ష భేటీ



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11:
ఏపీ అసెంబ్లీ, శాసనమండలి వాయిదా పడ్డాయి. రేపు (నవంబరు 12) ఉదయం ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. కాగా, అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించారు. నవంబరు 22 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఏదో లాంఛనంగా అన్నట్టుగా కాకుండా, సీరియస్ గా జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ పై రేపు ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు ఉంటాయని అయ్యన్నపాత్రుడు తెలిపారు. వచ్చే శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. బిల్లులు, చర్చలకు సమయం లభించేలా రెండు పూటలా సభ నిర్వహిస్తామని చెప్పారు. ఎనిమిది బిల్లులు సహా, వివిధ ప్రభుత్వ పాలసీలకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం లభించనుందని పేర్కొన్నారు.

## ప్రజలు ఓట్లేసింది. ఇంట్లో కూర్చోవటానికా..?

### ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11:: మాజీ మంత్రి తీరు చూస్తుంటే అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనంగా ఉందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లుంది వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరు అంటూ సెటైర్ విసిరారు. అసెంబ్లీ మీద అలగడానికో.. మైకు ఇస్తేనే పోతానని మారం చేయడానికో కాదు ప్రజలు ఓట్లేసింది.. ఇంట్లో కూర్చొని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది అని అన్నారు. "మీ స్వయం కృతాపరాధం మిమ్మల్ని ప్రతిపక్ష హోదాకి దూరం చేస్తే... ఆ హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం మీ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం. ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం" అని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని విమర్శించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందన్నారు. మహిళలపై దాడులు ఆగడం లేదని... ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని వ్యాఖ్యలు చేశారు. బెల్టు షాపుల దందాను అరికట్టలేదని... ఐదు నెలలైనా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదన్నారు. రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం వైసీపీకి ప్రజలు ఇస్తే... ప్రతిపక్షం ఇస్తేనే వస్తాం అనడం సిగ్గు చేటన్నారు. ప్రతిపక్షం లేకుంటే సభలోనే ప్రజాపక్షం అవ్వాలన్న ఇంగితం కూడా లేకపోవడం బాధాకరమన్నారు.



## చంద్రబాబు పెద్ద మాయగాడు

### ట్విటర్ వేదికగా పలు విమర్శలు సంధించిన వైఎస్ జగన్

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11:
చంద్రబాబు ఎన్ని వేషాలైనా వేస్తాడు.. మాయచేస్తాడు.. మభ్యపెడతాడు.. ఇది ఆయన నైజాం.. అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ట్విటర్ వేదికగా విమర్శించారు. తాజాగా విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీ-ప్లేన్ ద్వారా చేసిన పర్యటన ఇలాంటిదే. సెల్‌ఫోన్, కంప్యూటర్లు కూడా తానే కనిపెట్టానని రెండు దశాబ్దాలుగా కబుర్లు చెప్తున్న చంద్రబాబు, ఇప్పుడు సీ-ప్లేన్ మీద కూడా కహానీలు మొదలెట్టేశారు. దేశంలోనే తొలిసారి అన్నట్టు, మరెక్కడా లేనట్టు, సీ-ప్లేన్ నడిపితే చాలు రాష్ట్రాభివృద్ధి జరిగిపోయినట్టు బిల్డప్ ఇస్తున్నారు. చంద్రబాబు బిల్డప్, ఎల్లోమీడియా డప్పాలు చూస్తుంటే పిట్టలదొర డైలాగులు గుర్తుకు వస్తున్నాయి. ఓవైపు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రజల సంపదగా నిర్మిస్తూ సృష్టించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేటీకరిస్తూ, స్కాంలు చేస్తూ తన మనుషులకు తెగనమ్ముతూ, మరోవైపు దీనిమీద ప్రజల్లో చర్చ జరగకూడదనే సీ-ప్లేన్‌తో అభివృద్ధి ఏదో జరిగి పోయినట్లు పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు అని జగన్ వ్యాఖ్యానించారు. ప్లేన్ ఇప్పటిది కాదు. దాదాపు 114 ఏళ్ల క్రితమే 1910లో నడిచింది. మన దేశంలో కేరళలో 2013లో మొదలయ్యి తర్వాత నిలిపేశారు. గుజరాత్‌లో 2020లో సర్వీసులు నడవటం మొదలుపెట్టినా అవి కూడా పలుమార్లు నిలిచిపోయాయి. ప్రతిరాష్ట్రంలోనూ అనేక రిజర్వాయర్లు, డ్యాంలు ఉన్నాయి. మరి ఎందుకు ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి ప్రయోగాలు కొనసాగడం లేదు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు.




## భారతరత్న అబుల్ కలాం ఆజాద్ సేవలు అనిర్వచనీయం.!

-విద్యారంగానికి ఆయన చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తి.

-మైనార్టీల సంక్షేమానికి ఏటా రూ. 365 కోట్ల ఖర్చు.

-మైనార్టీల సంక్షేమానికి ఆధ్యులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు.

-రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్. డీ ఫరూక్

2లో

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### హాజరైన ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు





న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి నవంబర్ 11:భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు

# 2,94 లక్షల కోట్లతో ఏపి వార్షిక బడ్జెట్

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11::
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు. రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా కట్టారు. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేయించడం ద్వారా ఆయా రంగాలకు పెద్దపీట వేశారు. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. . 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ, 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు.

ఆంధప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు. గత మేలో ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఓటాన్ అకౌంట్‌తో నడిపిస్తూ వచ్చారు. తాజాగా పూర్తిసథాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలో నే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇకపోతే లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిపడిందని ఆర్థికమంత్రి వివరించారు. ప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం, పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడం,రేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్ళింపు వంటివన్నీ ఆర్థికరంగాన్ని కుదేలు చేశాయని అన్నారు. పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదల చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిధుల మళ్ళింపు, ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, వివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలు, ప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు కావడం,ఇంధన రంగ విధ్వంసం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు వంటివన్నీ దెబ్బతీసాయని అన్నారు.

**శాఖల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి.**

**పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు,వ్యవసాయం, అనుబంధ రంగాలు -రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు, మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు, మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు, ఉన్నత విద్య - రూ.2,326 కోట్లుఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు,పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు, పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు, గృహ నిర్మాణం - రూ.4,012 కోట్లు, జలవనరులు - రూ.16,705 కోట్లు,పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు,ఇంధన రంగం - రూ.8,207 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు, పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు. పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు, పోలీసు శాఖ- రూ. 8,495 కోట్లు కేటాయించారు.**

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి.

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.! -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా .

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 85 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు అత్తారింటి వేధింపులు మొదలగునవి ఉన్నాయి.



1)నా కుమారులు నా ఇల్లు నాశనం చేసి నా సంక్షేమం చూడకుండా అన్నం పెట్టకుండా నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు కావున నాకు న్యాయం చేయండని శిరివెళ్ల మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పెద్దిరాజు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2)నాకు అమ్మిన స్థలాన్ని నాకంటే ముందుగా వేరే వాళ్లకు షేక్ .మాబుసా రిజిస్ట్రేషన్ చేయించి మోసం చేసినాడని, ఉస్మాన్ భాష ప్లాట్ కేటాయిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసినాడని వీరిపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన బి.మనోహర్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
3)నా భర్త చనిపోయిన తర్వాత నా కూతురు నాగమణి నా ఆలనా పాలన (సంక్షేమం) చూసుకుంటానని నమ్మబలికి తన కుటుంబ అవసరాల నిమిత్తం నా వద్దనున్న బంగారు మరియు 3,50,000/- నగదు తీసుకొని నన్ను ఇంటి నుండి బయటికి గెంటి వేసిందని నాకు న్యాయం చేయండని బనగానపల్లి గ్రామానికి చెందిన వెంకట కృష్ణమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

### -వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:
స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ విద్యా దినోత్సవం ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త నిర్వహణలో రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ ల సహకారం తో నిర్వహించారు.అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో"మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం- సందేశం" అన్న అంశంపై గత శని వారం నిర్వహించిన



వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విజేతలకు మౌలానా ఆజాద్ మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పుస్తకాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, , రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించారని, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉత్తమమైన విద్యార్థులను తీర్చిదిద్ది భారత దేశ అభివృద్ధికి దోహదం చేసే విధంగా విద్యా విధానం ఉండాలని ఆకాంక్షించారు.

విజేతల వివరాలు:
తెలుగులో శ్రావణి, షబీర, ఆశ్రిత , ఆంగ్లంలో తేజ వర్షిని, దీక్షిత, నాసియా లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా, తెలుగులో శ్రావణి ,లక్ష్మీ నందు ఆంగ్లంలో జోస్విని, రాగ చైత్ర స్పెషల్ జ్యూరీ బహుమతులు అందుకున్నారు. మొత్తం పది బహుమతులు బాలికలే అందుకోవడం విశేషం.

## మార్క్ఫెడ్ 60 వ పాలకవర్గ సభ్యుల సమావేశం.

### - పాల్గొన్న డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి.




ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 11:
కర్రోతు బంగారు రాజు చైర్మన్ ఏపీ మార్క్ ఫెడ్ అధ్యక్షతన జరిగిన పాల పాలకవర్గ సమావేశం ఈ సమావేశంలో క్రిబ్ కో సర్వసభ్య సమావేశమునకు ఏపీ మార్క్ ఫెడ్ తరఫున ప్రతినిధిని ఎంపిక చేయుట కొరకు చర్చించడం జరిగినది. ఈ చర్చల్లో జనవరి 2025లో జరగనున్న క్రిబ్కో సర్వసభ్య సమావేశమునకు ఏపీ మార్క్ ఫెడ్ తరుపున ప్రతినిధిని ఎంపిక చేసి పంపియవలసి ఉన్నందున ఈ క్రిబ్ కు సర్వసభ్య సమావేశమునకు ఏపీ మార్క్ ఫెడ్ తరపున డాక్టర్ మణిజీర్ జిలానీ సమూన్, ఐఏఎస్ మేనేజింగ్ డైరెక్టర్ ని ప్రతినిధిగా నామినేట్ చేయుటకు పాలకవర్గ సభ్యుల సమావేశంలో తగు ఆదేశాలు తీసుకున్నట్లు తెలిసినది.పలు కీలక అంశాల పై చర్చించి నిర్ణయాలు తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య (ఏపీ మార్క్ ఫెడ్) 60 వ పాలకవర్గ సమావేశం నేడు ఉదయం 11 గంటలకు ఏపీ మార్క్ ఫెడ్ 5 వ అంతస్తు నందు చైర్మన్ ఛాంబర్ నందు సమావేశం జరిగినది. ఈ సమావేశంలో కర్రోతు బంగారు రాజు చైర్మన్ ఏపీ మార్కెట్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ ఏపీ మార్క్ఫెడ్ పాలకవర్గ సభ్యులు., 1 అన్నెపు రామకృష్ణ నాయుడు, 2, పరస వెంకటరత్నం, 3, కేసి హరి, 4 తాతిరెడ్డి తులసి రెడ్డి,5. వంగల శశి భూషణ్ రెడ్డి,6 గుండుపోగుల నరసింహారావు తదితర డైరెక్టర్లు ఈ సమావేశమునకు హాజరయ్యారు. ప్రభుత్వం తరఫున నియమింపబడిన పాలకవర్గ సభ్యులు కమిషనర్ సహకార శాఖ మరియు రిజిస్ట్రార్, సహకార సంఘాలు, డైరెక్టర్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, డైరెక్టర్ వ్యవసాయ శాఖ, మేనేజింగ్ డైరెక్టర్ ఏపీ మార్క్ఫెడ్, మేనేజింగ్ డైరెక్టర్ అప్కాబ్, ప్రభుత్వం తరఫున ఆర్థిక శాఖ నుండి ప్రత్యేక అధికారి సెక్రటేరియట్ తదితరులను ప్రభుత్వం తరఫున ఈ సమావేశంలో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని పలు కీలక అంశాల పైన నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకే జరిగే జాతను జయప్రదం చేయండి - ఎల్ఐసి






ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజలకు సేవలు చేస్తున్న రంగాలను పెట్టుబడిదారులకు కార్పొరేషన్ లాభాలను అర్జించుకోండని తలుపులు తెరవడం వలన ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అంధకారమైందని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అంటూ ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే జోనల్ కాన్ఫరెన్సు జయప్రదం చేయడం కోసం ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి ప్రారంభమైన ఈనెల 14వ తేదీ నంద్యాల పట్టణంలోకి రానున్న కళాజాతను జయప్రదం చేయాలని, కళాజాత పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ రమేష్ బాబు,అధ్యక్షులు వి ఆర్ యస్ శుక్ల, సౌత్ సెంట్రల్ రైల్వే సంఘ్ కార్యదర్శి కెవి రంగయ్య, రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి కిరణ్ కుమార్, ఎల్ ఐఏ ఎఫ్ఎస్ఈ జెడ్ యూనీయన్ నాయకులు శ్రీనివాసరెడ్డి సిఐటియు పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ వీరితోపాటు ఎల్ఐసి యూనియన్ నాయకులు ఏ భువనేంద్ర, పిసి రామకృష్ణుడు లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన నంద్యాల పట్టణానికి రానున్న కళాజాతను జయప్రదం చేయడం కోసం కృషి చేయాలని, కళ జాత ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కార్మికులంతా ఐక్యం కావాలని అన్నారు.


## బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన నేషనల్ ఎడ్యుకేషన్ డే.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:
నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో నవంబరు 11వతేదీన నేషనల్ ఎడ్యుకేషన్ డేను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మేడం మాట్లాడుతూ "దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టిన నవంబర్ 11వతేదీని జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నాము.దీనిని 'రాష్ట్రీయ శిక్షా దివస్' అని కూడా పిలుస్తారు.మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖా మంత్రిగా ఆజాద్ పనిచేశారు .1947 నుండి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్ధవంతంగా నిర్వహించాడు.మన దేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా కూడా ఆయన విశేష సేవలందించారు.విద్య,జాతీయాభివృద్ధికి ,సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలను ఆయన పుట్టినరోజు సందర్భంగా స్మరించుకుంటున్నాము.14సంవత్సరాల వయసు వచ్చే వరకు పిల్లలకు ఉచితంగా చదువు చెప్పించాలని, ప్రాథమిక విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతరత్న అబుల్ కలాం ఆజాద్ సేవలు అనిర్వచనీయం.!

ఆంధ్ర ప్రగతి విజయవాడ నవంబర్11:
దేశంలోని మైనార్టీల అభివృద్ధికి భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన మార్గంలో మనం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు.భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని సోమవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భారత రత్న అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగం మరియు మైనార్టీ సంక్షేమానికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ముస్లింల అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుల్హన్, రంజాన్ తోఫా తదితరమైన పథకాలుఅందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఉర్దూను సెకండ్ లాంగ్వేజ్ గా గుర్తించి, రోషిణీ పథకం క్రింద ఉర్దూ పాఠశాలలను ఎక్కువగా స్థాపించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 200 ఎకరాల్లో హైద్రాబాద్ లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీని స్థాపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందని అన్నారు. 2015 లో కర్నూలు లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ, కడపలో హజ్ హౌస్ ను ఏర్పాటు చేసామన్నారు. ఆరోజుల్లోనే అల్ప సంఖ్యాకులైన మైనార్టీల అభివృద్ధికి నిరుద్యోగుల ఉపాధికి దుఖాన్, మకాన్ పథకం క్రింద సబ్సిడీ పై రుణాలను అందించి ఉపాధి కల్పించామన్నారు. 2019-2024 మధ్యకాలంలో కేంద్రం నుంచి మైనార్టీల సంక్షేమం కోసం విడుదలైన నిధులను గత ప్రభుత్వం రాష్ట్ర వాటా చెల్లించకుండానే కేంద్రం నిధులను కూడా దారి మళ్లించిందని విమర్శించారు.తల్లికి వందనం పథకం కింద సహాయం అందిస్తామన్నారు.. హిందూ, ముస్లిం, సిక్కు, బౌద్ధుల పేదలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తున్నామన్నారు. పేదరికంలో ఉన్న వారికి ముఖ్యంగా మైనారిటీలకు అనేక పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మైనార్టీ సంక్షేమానికి దాదాపు రూ. 365 కోట్లకు పైగా రాష్ట్రంలో ఏడాదికి ఖర్చు చేస్తున్నామన్నారు. విదేశాల్లో విద్యనభ్యసించే వారికి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సీకో ఔర్ కమానో పథకం కింద ఇంటికే పరిమితమైన మహిళలకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు. ఇలా 2014 నుంచి




2024 వరకు 13 లక్షల మంది మహిళలకు శిక్షణ అందించామన్నారు. మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారి సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకొచ్చాయన్నారు.శాసన మండలి మాజీ చైర్మన్, మైనార్టీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ మహ్మద్ అహ్మద్ మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రిగా ఎంతో బాధ్యతాయుతంగా పనిచేసిన వ్యక్తి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు దేశానికే తలమానికమన్నారు. నాడు ఆయన చూపిన మార్గం నేడు ఎంతో మందికి ఆదర్శమన్నారు. మైనార్టీ వర్గాల పిల్లల చదువు కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మైనార్టీలకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకునేందుక అవకాశాలు కల్పించారన్నారు. ముస్లింలకు చేయూత నిచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, మానవ సేవే మాధవ సేవ అని భావించే వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం ఆలోచించే ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అని అన్నారు. భారత దేశంలో ముస్లిం మైనార్టీ హక్కుల కోసం పనిచేసిన వ్యక్తి , దేశానికి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీల కోసం రాబోయే 5 సంవత్సరాలు ప్రభుత్వం ఇచ్చే పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు రాజబాట ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తిరువూరు శాసనసభ్యులు కే. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక నాయకుడి జన్మదినాన్ని జాతీయ దినోత్సవంగా జరుపుకుంటున్నారంటే ఆయన దేశానికి చేసిన గొప్పతనాన్ని చూడాలన్నారు. భారత రత్న అబుల్ కలాం ఆజాద్ గొప్ప నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ఖిలాఫత్ ఉద్యమాన్ని నడిపి జాతిని జాగృతం చేసిన వ్యక్తి ఆజాద్ అన్నారు. ఒక జర్నలిస్టుగా తన కెరీర్ ను ప్రారంభించారన్నారు. మదనపల్లి శాసనసభ్యులు షాజుద్దీన్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి అవిరళ కృషి చేసిన వ్యక్తి ఆజాద్ అని కొనియాడారు. మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తొలుత ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి నగదు బహుమతులను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, నాయకులు, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె. హర్షవర్ధన్, కమిషనర్ సిహెచ్. శ్రీధర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ మస్తాన్, మైనార్టీ వర్గాల మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 12 నవంబర్ 2024

# జాతీయ రహదారులు, రైల్వేల నిర్మాణాల భూసేకరణను పూర్తి చేయండి.!

**-అన్ని పారామీటర్లలో నంద్యాల జిల్లాను టాప్ ఫైవ్ లో వుంచండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 11:
జాతీయ రహదారులు, రైల్వే నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ లో వున్న భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో ప్రగతి అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జాతీయ రహదారులు, రైల్వే నిర్మాణాలకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కూడ సమీక్షిస్తున్నారని జిల్లాలో పెండింగ్లో ఉన్న భూసేకరణను పూర్తి చేసేందుకు ఆర్డీఓలు తాసిల్దార్లతో సమీక్షించి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. త్వరలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉన్న నేపథ్యంలో అభివృద్ధికి సంబంధించి అన్ని పారామీటర్లలో రాష్ట్రంలో నంద్యాల జిల్లా టాప్ ఫైవ్ లో ఉండాలని... దిగువ పది జిల్లాలలో ఉంటే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అన్ని పారామీటర్లలో గ్రీన్ మార్క్ ఉండేలా పనులు చేపట్టి పూర్తి చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో లేబర్ మొబలైజేషన్, దినసరి వేతన రేటు పెంపు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, హార్టికల్చర్ ప్లాంటేషన్ తదితర అంశాలలో వెనుకబడి ఉన్నామని వచ్చే గురువారం నాటికి వంద శాతం లక్ష్యం పూర్తి చేయాలని ఏపీడీలను కలెక్టర్ ఆదేశించారు. గోకులం షెడ్లు, పల్లె వనాలు, సోకు పిట్ల నిర్మాణాలకు మంజూరు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నిస్తూ సంబంధిత ప్రతిపాదనలను







వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారు.
పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో మంజూరు అయిన 1026 సీసీ రోడ్ల నిర్మాణాలకు గాను 170 పనులు గ్రౌండ్ అయ్యి 33 పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన నిర్మాణాలన్నీ గ్రౌండింగ్ కావడంతోపాటు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతోపాటు 15 రోజుల పాటు క్యూరింగ్ కచ్చితంగా చేయాలని కలెక్టర్ సూచించారు. అపార్ ఐడి జనరేటర్ కు సంబంధించి విద్యార్థుల పుట్టిన తేదీ సర్టిఫికెట్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని డీఈఓ, డివిఇఓ లను కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్లు త్రాగునీటి వసతి, సోక్ పిట్ల నిర్మాణాల పనుల ప్రగతిలో వెనుకబడి ఉన్నామని ఇకపై రోజువారి ప్రగతిపై నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలు 25 శాతం ఉన్నట్లు సర్వేలో వెల్లడైందని... ఇందుకు గల కారణాలను వైద్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ లు విశ్లేషించి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చదువుకున్న ఎస్ హెచ్ జి మహిళలను విద్యా వాలంటీర్లుగా గుర్తించి ఉచితంగా విద్య బోధించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడి, ఎంపీడీఒలను కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో 26,000 మంది వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలం పర్యటనను అధికారులందరూ టీం స్పిరిట్ తో విజయవంతం చేశారని ఇదే స్ఫూర్తి ముమ్మందు కూడా కొనసాగించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి గైరాజరైన కొంతమంది జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈనెల 14 నుండి అన్ని గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అందరికీ క్యాన్సర్ పరీక్షలు, క్యాన్సర్ పై విజయం - స్క్రీనింగ్ తో సాధ్యం అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు.

# హరిహర అభేదం కార్తీకం..!

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**-ఘనంగా ప్రారంభమైన కార్తిక మాస ధార్మిక సప్తాహ వేడుకలు.**




ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు నవంబర్ 10:
భక్తి భావనకు కార్తిక మాసానికి మించిన మాసంలేదని, హరిహరులకు భేదం లేదని నిరూపించేది కార్తిక మాసమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాస విశిష్టతపై మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన ధార్మిక ప్రవచన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తదనంతరం కార్తిక సోమవార విశిష్టతపై తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ప్రవచనం భక్తులను తన్మయులను చేసింది. దేహశుద్ధితో పాటు ఆత్మ శుద్ధిని కలిగిఉండాలని పిలుపునిచ్చారు. తదనంతరం శివనామ భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, ప్రముఖ వ్యాపారవేత్త పచ్చ సాయి వరప్రసాద్, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి , సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి. ఎన్. కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, కె.చిన్నయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, డీలర్ రామిరెడ్డి, అయ్యప్ప మరియు శివ దీక్షా స్వాములు తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల సభను జయప్రదం చెయ్యండి.

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:
నందికొట్కూరు పట్టణంలో సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఐసా జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి.రంగస్వామి ఆధ్వర్యంలో ప్రజా హక్కుల సభ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 04న విజయవాడ జింఖానా గ్రౌండ్ నందు జరిగే సభకు పెద్దఎత్తున తరలి రావాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం లో సూపర్ సిక్స్ పథకాలే కాదు ప్రజలు కోరే ప్రజా సిక్స్ పథకాలను సాధించుకోవాలని వారు అన్నారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఆరు ప్రధాన జనాకర్షణ పథకాలను అమలు చేయడంలో విఫలమైయ్యారని వారన్నారు రాష్ట్రం లో అభివృద్ధి మౌలిక వసతులు ఊఫాది అవకాశాలు పెరుగుతాయని నమ్మకం తో కూటమి ప్రభుత్వానికి ఓటు వేస్తె కార్పొరేట్ లకు నమ్మిన బంటుగా తయారై ఆంధ్ర సి ఇ ఓ గా పేరు తెచ్చుకున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం మరోసారి తన మోసకారి నైజాన్ని బయపెట్టారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో సాగర్, వెంకటరమణ,అరుణ,చిన్న స్వాములు,సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి మౌలాన అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం..!

**-విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి పది మందికి స్ఫూర్తిదాయకంగా ఉండాలి.**
**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 11:
దేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లు అర్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రగతికి, దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాలీ, హిందీ తదితర ఎన్నో భాషలు నేర్చుకోవడంతోపాటు తత్వశాస్త్రము, గణితము, చరిత్రలను అభ్యసించి తొలి విద్యాశాఖ మంత్రిగా దీర్ఘకాలం పనిచేసి దేశానికి విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. నేటి విద్యార్థులు కూడా ఆయన బాటలో నడిచి కొత్త విషయాలు నేర్చుకుని సమాజానికి ఏ విధంగా తన వంతు కృషి చేయగలమో నిర్దేశించుకోవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. హిందూ, ముస్లిం సఖ్యతకు ఎంతో కృషి చేసి అందరూ కలిసిమెలిసి ఉండాలనే లక్ష్యంతో ద హిలాల్ పత్రికను స్థాపించి ఐక్యతకు అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారన్నారు. ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్య ఎంతో అవసరమని విద్య యొక్క ప్రాధాన్యతను విస్తృతంగా వ్యాప్తి చెందించడంలో అబుల్ కలాం ఆజాద్ విశిష్ట కృషి చేశారన్నారు.విద్యార్థులు ఉత్తమంగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించడంతోపాటు పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కలెక్టర్ ఉద్బోధించారు. కనీసం డిగ్రీ ఉత్తీర్ణత అయితే అన్ని పోటీ పరీక్షలకు అర్హత సంపాదించుకోవచ్చన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నియంత్రించి పిల్లలను బాగా చదివించి కెరీర్ పరంగా ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. చెడు వ్యసనాలు, చెడు సాన్నిత్యానికి బానిస కాకుండా చదువు, ఆటపాటల పట్ల తల్లిదండ్రులు, గురువులు దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియాపై ఆధారపడకుండా స్థానిక గ్రంథాలయాలకు వెళ్లి బుక్ రీడింగ్ అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో అన్ని విధాల



చురుకుగా ఉండగలిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మన జిల్లాలో ఉండడం గొప్ప అవకాశం అని ఉర్దూ పాఠశాలలు, కళాశాలలకు ఉన్న సమస్యలపై మంత్రి మార్గదర్శకాలతో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మైనార్టీల సంక్షేమ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన కళా నృత్యాలు ఆహుతులను ఆకర్షణీయంగా ఆకట్టుకున్నాయి. అనంతరం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటాన్ని ఆవిష్కరించి, గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# అమన్ కూల్ డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10: నంద్యాల పట్టణంలో నీ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అమన్ కూల్ డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ ఐస్ క్రీమ్ షాపు యజమాని షేక్ అమీర్ భాష , షేక్ అక్బర్ బాషా ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని అమన్ కూల్ డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు అన్ని రంగాలలో రాణించాలని పదిమందికి ఉపాధి అవకాశం కల్పించే విధంగా ఉండాలని ఫిరోజ్ తెలియజేశారు.

# బడ్జెట్ లో మైనారిటీ లకు 4376 కోట్ల రూపాయలు కేటాయించిన సిఎం చంద్రబాబు కు కృతజ్ఞతలు.

**-ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:
గత ప్రభుత్వాలు మైనార్టీలకు ఓటు బ్యాంకుగా చూసి వాడుకోవడం తప్ప. వారి అభివృద్ధికి నిధులు కేటాయించి ఖర్చు చేసిన పాపాన పోలేదు. అందుకే రాష్ట్రంలో గత ఎన్నికల్లో మైనార్టీలందరూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి నమ్మి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని నియోజకవర్గంలో భారీ ఎత్తున మైనార్టీలు ఓట్లు వేసి గెలిపించారు. ఆ నమ్మకానికి తగినట్లుగానే నూతన ప్రభుత్వం బడ్జెట్లో మైనార్టీలకు 4376 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. గతంలో మైనార్టీలకు ఉన్న పథకాలు అన్నింటిని తిరిగి పునర్ధరించి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లతో చర్చించి మైనారిటీ ల అభివృద్ధి కి ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది.

# చెంచులకు పక్కా గృహాలు నిర్మించాలి.!

**-పాణ్యం చెంచు గూడెంలో సొంత గూడు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు.**

**-ఎన్నో ఏళ్లుగా సొంతిల్లు కోసం గిరిజనులు ఎదురుచూపులు.**

**-ఇప్పటికే శిథిలావస్థకు చేరి ప్రమాదంలో పాత బిల్డింగులు.**

**-గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10:
పాణ్యం చెంచు కాలనీలో చెంచు కుటుంబాలకు సొంత గూడు లేక అవస్థలు పడుతున్నారని, గూడెంలో నివసిస్తున్న గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించి వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు.నంద్యాల జిల్లాలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ గిరిజన సంఘం నాయకుడు నాగశేషు మాజీ జడ్పిటిసి నారాయణమ్మ ఆధ్వర్యంలో పాణ్యం చెంచు గుడానికి చెందిన 200 మంది ఇల్లు లేని గిరిజనులు గంటన్నర పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రవి నాయక్ నారాయణమ్మ మాట్లాడుతూ..నంద్యాల జిల్లా పాణ్యం మండలం చెంచు గూడెంలో కొన్ని దశాబ్దాలుగా నివాసముంటున్నారు అయితే ఇందిరాగాంధీ హయాంలో వీళ్లకు ఇళ్ల నిర్మాణం చేపట్టారు అప్పటినుండి ఇప్పటిదాకా ఇలాంటి మౌలిక సదుపాయాలు నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాడుపడిన బిల్డింగ్ కావడంతో శిథిలావస్థకు చేరి కుళ్ళిపోయి కొన్ని ఇండ్లు వర్షానికి తడిచి పడిపోయి ప్రమాదవశాత్తుగా గతంలో చెంచులు మృతి చెందారని అన్నారు. ఇప్పటికీ కొన్ని ఇండ్లు శిథిలావస్థలో పడిపోయే ప్రమాదంలో ఉన్నాయన్నారు. గూడెంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ప్రధానమంత్రి యోజన కింద జన్మన్ పథకం ద్వారా ఇల్లు మంజూరయ్యాయని, తక్కువ బడ్జెట్ కేటాయించడంతో ఇండ్లు కట్టుకునే స్తోమత చెంచులకు లేదు కాబట్టి ఐటిడిఏ అధికారులు పర్యవేక్షించి, వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని ప్రతి కుటుంబానికి పక్క ఇండ్లు నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఆర్ డి టి సంస్థ వారు వీళ్లను గుర్తించి ఇళ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేయాలని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పాణ్యం చెంచు కాలనీ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనుల వద్దకు డిఆర్ఓ వచ్చి ఇళ్ల నిర్మాణానికి కలెక్టర్ తో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఐటిడి అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిఆర్ఓ రామ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం చెంచు గూడెంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు మహిళలు పాల్గొన్నారు.

# బనగానపల్లె ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 11:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున మోడల్ స్కూల్ లోని టెన్త్ మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న 135 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎంసి కమిటీ చైర్మన్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ మండల చైర్మన్ ఎస్.సైఫుల్లా ఆధ్వర్యంలో ఈ రోజు రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.
ప్రిన్సిపల్ రామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తమ రక్త గ్రూపులను తెలుసుకొని ఉండటం వలన భవిష్యత్తులో వారికి రక్తదానానికి అర్హత వచ్చినప్పుడు ఆపదలో ఉండి రక్తం అవసరమైన వారికి రక్త దానం చేయడం చాలా సులభతరం అవుతుందని అంతేకాకుండా మనకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువ ఆలస్యం జరగకుండా బ్లడ్ గ్రూపు తెలిసి ఉంటే మనకు అవసరమయ్యే రక్త సేకరణ సులభంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్స్ ఖలీల్ ఉర్ రెహమాన్, నాగప్ప, పరమేశ్వరుడు, నూర్ భాషా, ఫక్రు భాష, రెడ్ క్రాస్ సభ్యులు హనుమంతు, అమీర్ భాష, జహీర్ భాషా, రాజేష్, ఉపాధ్యాయులు నాగమద్దయ్య, ఆంజనేయులు, మధుసుదన్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించండి..!

## -పిజిఆర్ఏస్ కు 195 దరఖాస్తులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల/నవంబరు 11:**

ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతిస్తున్న ప్రజా ఫిర్యాదులను నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత కాల వ్యవధిలో సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఇప్పటివరకు స్వీకరించిన 4239 దరఖాస్తులలో 3313 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. నిరీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 885 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బియాండ్ ఎస్ఎల్ఎ లో ఉన్న 44 దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. సీఎమ్ఓ కార్యాలయపు ఫిర్యాదులు 18 మంది అధికారుల వద్ద పెండింగ్ లో వున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. పది మండలాలకు సంబంధించిన రెవెన్యూ దరఖాస్తులు వితిన్ ఎస్ఎల్ఎ లో పెండింగ్లో ఉన్నాయని సంబంధిత తాసిల్దారులతో ఆర్డీవోలు సమీక్ష నిర్వహించి క్లియర్ చేయాలన్నారు. పాణ్యం, జూపాడుబంగ్లా, చాగలమర్రి మండలాలలో సరిగా రెడ్రెస్ చేయని కారణంగా కలెక్టర్ లాగిన్ లో రీఓపెన్ అయ్యాయని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి జిల్లా అధికారి స్వయంగా ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో శ్రద్ధ



తీసుకోవాలన్నారు. రీ ఓపెన్ అయిన 41 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై ఎంపీడీఓలు, తాసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు నిఘా ఉంచి పనులు పురమాయించాలని కలెక్టర్ సూచించారు. ఏపీ సేవ సర్వీస్ లలో 1075 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్నాయని ఆర్డీఓ, తాసిల్దారులు దృష్టి సారించి క్లియర్ చేయాలన్నారు



### .ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు

1)మహానంది మండలం తమ్మడపల్లె గ్రామ నివాసి ఎల్లయ్య తనకు వికలాంగత్వ పెన్షన్ కింద 6000 వస్తుందని వచ్చిన పెన్షన్ సరిపోవడం లేదని మరింత మొత్తాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

2) కోవెలకుంట్ల మండలం జోలదరాశి గ్రామ వాస్తవ్యులు ఎం సుధాకర్ తనకు ఉన్న 1.81 సెట్ల పొలంలో 1.37 సెట్ల పొలం అమ్మినానని మిగతా 44 సెంట్ల భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని... సంబంధిత స్థలాన్ని నా పేరుపై ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించారు.

3) గడివేముల మండలం కొరప్రోలు గ్రామానికి చెందిన కొమ్ము నాగమ్మ తనకు సర్వేనెంబర్ 232లో 0.35 సెంట్ల భూమిని ఆన్లైన్లో ఎక్కించి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ కి దరఖాస్తు సమర్పించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 195 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి..!











ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 10: నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అత్యుత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును ప్రధానం చేశారు. బ్యాంకింగ్ రంగంలో విశిష్ట సేవలు అందించి తన ఉద్యోగానికి రాజీనామా చేసి తనలాగే ఎంతోమంది విద్యార్థులను బ్యాంకింగ్ రంగంలో చూడాలన్న లక్ష్యంతో శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ ను స్థాపించిన ఆయన సుమారు 42,500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అలాగే తాను పుట్టిన స్వగ్రామమైన సంజామల మండలం మంగపల్లి గ్రామంలో పేద ప్రజల కోసం తన తండ్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం తన తండ్రి అందించిన 10 ఎకరాల స్థలంలో ఉచితంగా ఆసుపత్రిని స్థాపించి స్థానిక ప్రజల కోసం ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారు. తన సొంత ఖర్చులతో అత్యవసర ప్రమాద స్థితిలో ఉన్న రోగుల కోసం ఉచితంగా అంబులెన్సు నిర్వహిస్తున్న మహోన్నతుడు. డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, ఇంతటి సేవా గుణాన్ని కలిగిన వ్యక్తికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో కాలనీ శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక బృందావనం ఆడిటోరియంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డును అందించారు. సమగ్రత, స్ఫూర్తికి చిహ్నంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత డాక్టర్ ఎ.ఎస్. వసుధా రాణి గారు ముఖ్యఅతిథిగా హాజరై అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా శ డాక్టర్ రామకృష్ణ రెడ్డి , ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, ఇంటాచ్ కన్వీనర్ ఎం.వి. శివ కుమార్ రెడ్డి, టీచర్స్ యూనియన్ కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఒంటేరి శ్రీనివాసుల రెడ్డి, స్టేట్ ఐఎంఏ ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవికృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ వసుధా రాణి మాట్లాడుతూ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని తాను అందించిన సేవలకు గుర్తుగా విశిష్టమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డును అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎంతోమందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వివిధ బ్యాంకుల్లో స్థిరపడేలా చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలి రెడ్డి షేక్షావలి రెడ్డి, అతిథులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన బ్యాంకు ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు , స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**-ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, సీజ్ చేయాలి.**

**-నంద్యాల జిల్లా డిఇఓ జనార్ధన్ రెడ్డి కి ఫిర్యాదు.**



నంద్యాల

నంద్యాల జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనుంజయ్ మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా వ్యాప్తంగా రేకుల షెడ్లలో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నటువంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసు నమోదు చేసి సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా డీఈవో జనార్ధన్ రెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రేకుల షెడ్డు నిర్మాణం చేసి వాటిని తరగతి గదులుగా చూపించి ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా రేకుల షెడ్లలో పాఠశాల నిర్వహిస్తూ ఇష్టం వచ్చినట్టుగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని, మౌలిక సదుపాయాల్లో భాగంగా విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేకుండా, ఆటస్థలం లేకుండా, అర్హత కలిగినటువంటి అధ్యాపకులు లేకుండా, శానిటేషన్ సర్టిఫికెట్ లేకుండా పాఠశాలలను నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్నారని వారన్నారు. కావున నంద్యాల జిల్లా డిఓ స్పందించి రేకుల షెడ్లలో పాఠశాలలు నిర్వహిస్తూ ఫీజుల దోపిడీ చేస్తూ మౌలిక సదుపాయాలు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నటువంటి పాఠశాలలను సీజ్ చేసి, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని. అప్పటికి జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించకపోతే డిఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

## స్కూలు కాలేజీల చుట్టూ ఉన్న షాపులను తొలగించాలి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 10: పాణ్యం మండలం లో మహాత్మా గాంధీ పూలే బాపూజీ హై స్కూల్, నెరవాడ స్కూల్ చుట్టూ ఉన్న షాప్ లవలన విద్యార్థుల భవిష్యత్తు నాశనము అవుతున్న పట్టించుకోని అధికారులు గతం లో ఉన్న అధికారులకు పలు మార్లు వినతిపత్రం లు ఇస్తున్నా ఎంఈఓ, డీఈవో, కలెక్టర్ , తదితర అధికారులు చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారు. ఇప్పుడు అధికారం మారి తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన అధికారులు తీరు మారడం లేదు ఇంకా ఎక్కువగా షాప్ లు వేసుకుంటూ షాప్ లలో నిత్యం బీడీలు, సిగరెట్లు, సారా, గుట్కా, ఇలాంటివి, షాప్ లలో ఎక్కువగా అమ్ముతున్నారు పక్కలో ఉన్న స్కూల్, కాలేజీ, ఇంజినీరింగ్ విద్యార్థులు ఎక్కువగా మత్తు కు బానిసలుగా మారి వారి జీవితాలు నాశనం అవుతున్నాయి. కనుక ఈ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమం లో ఎంర్ఓ నరేంద్ర కుమార్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి. స్కూల్ చుట్టూ ఉన్న షాప్ లను గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం స్కూల్ చుట్టూ 100 మీటర్ ల దూరం షాప్ లను కేటాంచుకోవాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వనము వెంకటాద్రి అన్నారు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కలెక్టర్ ఆఫీస్ ముందు అన్ని విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు మాజీ సిపిఐ నాయకులు చెన్నయ్య, విద్యార్థి లు రవి వేణు తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యం లో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు

**-36 పాఠశాలలకు చెందిన 360 మంది విద్యార్థులు పాల్గొన్నారు.**

**-ముఖ్య అతిథులుగా హాజరైన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మహబూబ్ బేగ్.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11: నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియం నందు ప్రపంచ సైన్స్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజంలో అవయవ దానం గురించి అవగాహన: విద్యార్థుల పాత్ర.అనే అంశంపై వ్యాసరచన పోటీలను, పర్యావరణ పరిరక్షణ లో కృత్రిమ మేధ పాత్ర%ఎ%అనే అంశంపై ఉపన్యాస పోటీలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మైనార్టీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ , జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మహబూబ్ బేగ్ గార్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. మన దేశపు మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనంట్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య , నంద్యాల మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి, ఉస్మాన్ భాష, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ ,గ్రీన్ కోర్ %చీ+జ% జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటుకు చెందిన సుమారు 36 పాఠశాలలకు చెందిన 360 మంది విద్యార్థులు రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దిలేటి పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో పాల్గొని వ్యాసరచన రాయగా, దాదాపు 60 మందికి పైగా విద్యార్థులు ఉపన్యాసాల పోటీలకు హాజరయ్యారని తెలిపారు.

ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పిల్లలలో ప్రతిభ పెంపొందించే విభిన్న కార్యక్రమాలు చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయమని, నంద్యాల జిల్లాలో ముఖ్యంగా నంద్యాల పట్టణంలో రెడ్ క్రాస్ కు అన్ని విషయాలలో సహాయ సహకారం అందజేస్తామని, చిన్న వయసులోనే పిల్లల్లో అవయవదానం గురించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి అవగాహన కల్పించడం చాలా మంచి కార్యక్రమం అని రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మహబూబ్ బేగ్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా రెడ్ క్రాస్ వారు వైవిధ్యమైన అంశాలతో విభిన్న పద్ధతులతో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని అభినందించారు.

రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులను వ్యాసరచన పోటీలకు అబ్జర్వర్లుగా, ఉపన్యాస పోటీలకు జడ్జిలుగా కేటాయించి కార్యక్రమం విజయవంతంగా నడవడానికి ఎంతో సహకరించారని వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వయంగా అవయవ దానం పైన ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే నంద్యాల జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధించి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని గతంలో మంత్రి ఫరూక్ తెలిపారని, ఈ విషయాలపై విద్యార్థులలో చైతన్యం తీసుకురావాలని ఈ అంశాలపైనే ఉపన్యాస పోటీలను, వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్ కి, ఉప విద్యాశాఖ అధికారి మహబూబ్ బేగ్ కి, సహకరించిన రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి కి, సహకరించిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రైవేటు విద్యాసంస్థల యజమానులకు ఉపాధ్యాయులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం పర్యవేక్షకుడు మద్దిలేటి గారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీకి వీటి యొక్క ఫలితాలను సిద్ధం చేస్తామని, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా, అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.

# నంద్యాల 4 వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 11:నంద్యాలలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు సభ్యత్వం చేసుకొని నంద్యాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంద్యాల టౌన్ 4 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ షేక్.మజీద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా, కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సలాం కాజా , సోహెల్ , అల్లా బకాష్ రంగ ప్రసాద్ , చిన్న యూసుఫ్ కౌన్సిలర్లు కందే శ్యాంసుందర్ లాల్ , తబ్రేజ్ , బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా , ఖాదర్ షఫీ ఉల్లా , ఆనంద్ స్వామి ఇసుక చాంద్ , గఫార్ , చూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.